The Department of Chemistry(PG) in association with IQAC arranged a Guest Lecture on **"Intellectual property Right"** by a Resource Person Prof Rajesh, C.Jampala Dean ,of PB Siddhartha College of Arts and Science Vijayawada held on 7th August, 2023 .


జనం కోసమే జర్నలిజం

ప్రజాకాంక్ష

సమగ్ర వార్తా దినపత్రిక


## మేధో సంపత్తి హక్కులు అంశంపై సెమినార్





ఉయ్యూరు (రమేష్) ప్రజాకాంక్ష, ఆగస్టు 07: మేధో సంపత్తి హక్కులు అనే అంశంపై స్థానిక అడుసుమిల్లి గోపాల కృష్ణయ్య చెరుకు రైతుల సిద్ధార్థ కళాశాలలో సెమినార్ హాల్ నందు రసాయన శాస్త్రం మరియు ఐక్యుఏసి ఆధ్వర్యంలో సోమవారం అతిధి ప్రసంగం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజేష్ సి. జంపాల., పి.బి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విజయవాడ, మేదో సంపత్తి హక్కులు అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధస్సు లేదా తెలివితేటలు ద్వారా మనుషులు సృష్టించిన వస్తువులు వారి కష్టార్జితంపై, అన్ని హక్కులు దాని సృష్టికర్తకే ఉంటాయని తెలియజేశారు. వ్యక్తులకు మేధస్సు కనిపించే ఆస్తిగా భావిస్తారు. మనదేశంలో చాలా రకాల మేధాసంపత్తి హక్కులు అమలులో ఉన్నాయి. కాఫీ రైట్, ట్రేడ్ మార్కులు, ట్రేడ్ సిల్క్ మొదలగునవి ఈ విభాగంలో ఉంటాయి. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలు చట్టాలలో మేదో సంపత్తి హక్కులను కలగజేస్తారు. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో దీనికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. శ్రీరామ్ అధ్యక్షత వహించగా, కళాశాల ప్రత్యేక అధికారి కే సత్యనారాయణ, కళాశాల పిడి రసాయన శాస్త్ర శాఖాధిపతి వి.ఎన్.వి కిషోర్ పరిరక్షించారు.


7-17-122/2, Sri Nagar 3rd lane, Guntur - 522002. ANDHRAPRADESH, INDIA
EDDYPALEM, GUNTUR - 1. ANDHRAPRADESH, EDITOR: BATHULA KUMUDVATHI, PH: 8309402820



MagiCut

# మేధోసంపత్తి హక్కులపై అవగాహన



ప్రసంగిస్తున్న ఆచార్యులు రాజేష్ జంపాల

**ఉయ్యూరు, న్యూస్‌టుడే:** మేధోసంపత్తి హక్కులపై ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో చట్టాలున్నాయని, న్యాయవ్యవస్థలో దీనికి ప్రత్యేక స్థానం ఉందనేది గ్రహించాలని మనుషులు సృష్టించిన అంశాలపై పూర్తి హక్కు వారిదేనని పి.బి.సిద్ధార్థ కళాశాల డీన్ ఆచార్యులు రాజేష్ జంపాల అన్నారు. స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో సోమవారం జరిగిన అతిథి ప్రసంగం కార్యక్రమంలో ఆయన మేధోసంపత్తి హక్కులు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాపీరైట్, ట్రేడ్‌మార్క్, ట్రేడ్ స్కిల్ వంటి విభాగాల గురించి వివరించారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్ అధ్యక్షత వహించారు. ప్రత్యేకాధికారి సత్యనారాయణ, రసాయన శాస్త్రవిభాగాధిపతి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మేధాసంపత్తి హక్కులకు న్యాయవ్యవస్థలో ప్రత్యేక గుర్తింపు

## ప్రొఫెసర్ రాజేష్.సి.జంపాల



అనుభవాలను తెలుపుతున్న ప్రొఫెసర్ రాజేష్

**తోట్లవల్లూరు, ఆగస్టు 7 (ప్రభ న్యూస్):** అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య మరియు చెరకు రైతుల కళాశాల సెమినార్ నందు రసాయన శాస్త్రం మరియు ఐక్యూఏసీ ఆధ్వర్యంలో అతిథి ప్రసంగం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ రాజేష్, సి.జంపాల, డీన్ పీవీ సిద్ధార్థ కళాశాల విజయవాడ మేధాసంపత్తి హక్కులు అనే అంశం పై ప్రసంగించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మేధస్సు లేదా తెలివితేటలు ద్వారా మనుషులు సృష్టించిన ఇతర వస్తువులు మరియు కష్టార్జితం పై అన్ని హక్కులు దాని సృష్టికర్తపైనే ఉంటాయనే తెలిపారు. వ్యక్తుల మేధస్సుకు లభించే కనిపించని ఆస్థిగా భావిస్తారని, మన దేశంలో చాలా రకాల మేధాసంపత్తి హక్కులు అమల్లో ఉన్నాయి. కాపీరైట్స్, ట్రేడ్ మార్కులు, స్కిల్స్ మొదలయినవి ఈ విభాగంలో ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా దేశాలలోని చట్టాలలో మేధా హక్కులు కలుగజేస్తారని, ప్రస్తుతం న్యాయవ్యవస్థలో దీనికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని విద్యార్థినీ, విద్యార్థులకు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీరామ్ అధ్యక్షత వహించగా కళాశాల స్పెషల్ ఆఫీసర్ కె. సత్యనారాయణ, కళాశాల పీజీ రసాయనిక శాస్త్ర శాఖాధిపతి ఈఎంవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.